# గోమాషి

బళ్ళారి ప్రాంతాన శ్రీధరగడ్డలో కరువుక్యాంపుకి ఛార్జిఆఫీసరుగా జాయినయిం తరవాత ఇంతగా ఏనాడూ హైరానపడలేదు జ్వాలాపతి. పొద్దుపొడిచింది లగాయతూ చీమలబారులా బస్తీనించీ పల్లెటిదిక్కునించీ పాటకజనం మూటాముల్లీ నెత్తిన పెట్టుకుని పిల్లా మేకా తర్లించుకుని పొద్దు వాటారే దాకా ఎడతెరిపి లేకుండా వస్తూనే వున్నారు. డెల్టాలో వొత్తయిన చేలూ పచ్చని తోటలూ చూడ మరిగిన కళ్ళకి ఇక్కడ నెరియలుపడ్డ నల్ల రేగడిగడ్డలో భూదేవికటికగుండె తగులుతుంది. దెబ్బతిన్న మదపుటేనుగుల్లా గాయపడి నెత్తురోడుతూ కనిపించే కొండల బారులు అన్ని వేపులనించీ చూపుల్ని అటకాయిస్తాయి.

ఆ ప్రాంతాలలో వానపాటూ గట్టా సలక్షణంగా వున్న రోజులలోనే పంటలు అంతంతమాత్రం. ఇహను అతివృష్టి గాని అనావృష్టి గాని సంభవించిందంటే, పైరుగాలి రవంత జంకిందంటే ప్రజలు కాలే కడుపులు చేతులతో పట్టుకుని అల్లాడుతూ వలసపోతారు. ఆ యేడు మాగాణి పంటకి ప్రసిద్ధిపొందిన సిరిగుప్ప తాలూకాలో గూడా ఎకరాకి పందుం గింజలయినా రాలినపాపాన పోలేదు. గ్రాసం లేక పశువులు బక్కచిక్కిపోయాయి. పంటమీదవున్న చేలు గూడా తెంపిపోసిన మోళ్లా అన్నట్టు చింకిపాతలతో తర్లిపోయే ప్రజానీకంతో సానుభూతిగా దిస్సమొలతో నిలిచిపోయాయి.

తను ఎంతమందికని ప్రవేశమియ్యగలడు? ఈ క్యాంపులో ఇంతమందికంటె ఎక్కువ జేర్చుకుందుకు వీలులేదన్న నియామకం వీళ్ళకేమి తెలుసు? క్యాంపులో ప్రవేశం దొరక్క నిలిచిపోయిన అన్నార్తులసంఖ్య మితిమీరిపోతోంది. అక్కడికీ కొంతమందిని సుంకేశ్వరిక్యాంపుకి బదలాయించి సర్దుబాటుచేశాడు. ఎంతచేసినా దిగడిపోయిన అలగాజనమింకా వుండనే వున్నారు. సుంకేశ్వరిలోగూడా కూలీల సంఖ్య భర్తీ అయిందని వర్తమానమొచ్చింది. ఇహ నేమిటి చేసేది? ఏమీ పాలుపోలేదు.

రాత్రి మాటుమణిగింది. నల్ల కొండల చిక్కని చాయలు అంతకంటె చిక్కని చీకటిలో కలిసిపోయి కరిగిపోతున్నాయి. కాపువారిలదగ్గర సమ్మెట దెబ్బలు వొకటీ ఆరా వినపడుతోనే వున్నాయి. ఆవలి కొండ మలుపులో రోడ్డురోలరు వొదిలి కంకరరస్తా వేస్తున్న కూలీలజట్టు తిరుగుమొహం పట్టి పల్లెటిపదాలు పాడుకొంటూ బ్రదుకులేని ఆనందం భర్తీచేసుకుంటున్నారు. క్యాంపులోనించీ కిచెన్ సూపరెంటు గావుకేకలు పెడుతున్నాడు. ఆవేపుని గిలకలబావిలో బుంగలు మునుగుతున్నాయి— బైట జల్లిబండిలో కంకేళ్లు కంచెలమీద రాసుకుంటున్నాయి. ఎంతకీ నిద్రపట్టదు జ్వాలాపతికి. దానికి తోడు కడుపులో కోలాహలంగా వున్నదతనికి. అక్కడిజనం ఇనపరేకుల్లాంటి జొన్నరొట్టెలు తిని ఇట్టె హరాయించుకోగలరు. తనూ తన వర్గగా తినే గజేంద్రభోగాలూ, మదగజేంద్రభోగాలూ, ఢిల్లీ భోగాల క్రింద లెఖ్ఖపెడతా రక్కడ. అవే వొంటబట్టించుకోలేకుండా వున్నాడు తను... అమ్మణ్ణి

**శ్రీ కొనకళ్ల వెంకటరత్నం**

తలిదగ్గర మారాం చేస్తోంది... రెండు ఝాములవేళ గాఢంగా నిద్రపట్టిందతనికి.

ఉన్నట్టుండి హటాత్తుగా మెలుకువ వచ్చింది జ్వాలాపతికి. వంటయింటో అలికిడి యేదో నిశ్శబ్దాన్ని చీలుస్తోంది. భార్య అన్నపూర్ణ అమ్మణ్ణిని పక్కన వేసుకుని నిద్రపోతోంది కిటికీదగ్గర. అవాళ పండగ. అంచాత వోళిగలు చేసుకున్నారు. చిత్రాన్నమూ వడలు గట్టా వంటింటో పుష్కలంగా వున్నాయి. ఎలకలుగాని ఏమయినా హంగామా చేస్తున్నాయేమో ననుకున్నాడు. కాని పాత్రలూ, కంచాలూ, చెంబులూ అతిపొందికగా తీస్తున్నట్టూ వర్దన చేస్తున్నట్టూ అనిపించిందతనికి. తళుక్కున గుర్తొచ్చింది. వంటయింటో వెండిసామాను విపరీతంగా వున్నది. తన మనుగుడుపుల కిచ్చిన కంచమొక్కటే నూటయిరవైతులాలు. ఎవడో జొరబడి ఇవన్నీ మూటగట్టుకుని పోతున్నాడా? ...వీధితలుపులు బార్లా తెరిచివున్నాయి. వంటింటో కీనీడ లేవో తచ్చాడుతున్నాయి... కొంప మునిగింది. కెవ్వున కేకలువేస్తే? వీళ్లదగ్గర ఏటకత్తు లుంటాయంటారు మెడమీదకి విసిరి తుర్రుమంటే? చల్లగా గీరి భార్యని "నిద్రలేపుదా" మనిపించింది. ఇహ నావిడ గుచ్చిగుచ్చి యక్షప్రశ్నలు వేస్తుంది. సమాధానాలు చెప్పలేక చావాలి. ఈ సందట్లో చేజిక్కించుకున్న మూట కాస్తా చంకనెట్టుకుని కన్నపుదొంగ కాలికొద్దీ వుడాయించగలడు. ఏమీ పాలుపోక వొళ్లంతా ముచ్చెమటలు పోసినై. నఖశిఖ పర్యంతమూ కంపం పుట్టుకొచ్చింది. ఏదో ఆవేశమొచ్చింది. చివ్వునలేచి వంటింటి తలుపు గభాల్న వేసి ఇవతల గొళ్ళెం పెట్టి 'దొంగ దొంగ'ని కేకలు పెట్టాడు. దొంగ బోనులో పడ్డ బండీ ఓంగువులా చిక్కడిపోయాడు. అమ్మణ్ణి అన్నపూర్ణని కావిలించుకుని బావురుమని యేడుస్తోంది. జ్వాలాపతి అరుగుమీద నిలబడి ఇంటికప్పెగిరిపొయ్యేలా పొలికేకలు పెడుతున్నాడు రంకెలు వేస్తున్నాడు. దానితో ఇరుగుపొరుగిళ్ల జనమంతా విరగబడ్డారు.

అంతకూడా ఎవరైనా దొంగని పట్టుకుంటే విచిత్రం చూదామని చక్కా వచ్చినవారే. అంతా వొకటిగా నిలబడితే దొంగ పట్టుబడి తీరతాడని అందరికీ తెలుసును. కాని ఏ వొక్కడూ కలిసిరాడని ప్రతి వొకడికీ గట్టినమ్మకం. జ్వాలాపతి వెర్రికేకలు పెట్టడం మినహా దొంగ ఎక్కడున్నాడో చెప్పాలన్న సంగతి కూడా మరిచిపోయి వూరుకున్నాడు. అతన్ని అనీ లాభం లేదు. వొచ్చిన మనుషులకైనా ఆరాలు అడగాలిసిన అవసరమున్నట్టు తట్టనే లేదు. ఆఖరికొక బుద్ధిమంతుడు అడగనే అడిగాడు. దొంగ ఎక్కడున్నాడో తేల్చుకుని అమాంతం వాటేసుకుందామని కాదుగాని, దొంగ ఎటువేపునించీ వొచ్చి హటాత్తుగా దెబ్బతీస్తాడో తెలుసుకుని తను జాగర్తలో వుండడమెందుకైనా మంచిదని. చివరికి దొంగ ఎక్కడ చిక్కడిందీ చప్పగా తేలిపోయింది. దానితో గొళ్లెం పెట్టివున్న వంటయింటి ధరిమేనా వొక్కడూ వెళ్ళడు. అంతా పంచపాళీలో పోగై సమాలోచనలు ప్రారంభించారు. ఎంత తీవ్రంగా చర్చించినా గొళ్ళెం తియ్యాలిసిన మొనగాడెవడో నిర్ధారణకాలేదు. కాని గొళ్లెం తియ్యగానే ఎవరెవరు ఏమేమి చెయ్యాలోమాత్రం తనని మినహాయించుకుని ప్రతివొక్కడూ అతిచవుకగా సలహాలు పుంఖానుపుంఖంగా ఇచ్చేస్తున్నాడు.

ఈ సందు చూచుకుని దొంగ కాస్తా వంటింటి వెనకాతల సామానుగదిలోనించీ తను వేసుకున్న కన్నపుదారి గుండా తనే లక్షణంగా బయటపడి పెరటి తలుపుల



తెరుచుకుని వీధినపడ్డారు మరి నడివీధిని బరిమీదపడ్డ దొంగవల్ల ప్రమాదం తక్కువనిపించిందో యేమో అంతా బాణాకర్రలు వేసుకుని వెంటబడ్డారు

దొంగ పట్టుబడ్డాడు

క్షణంలో వాణ్ణి రెక్కలుపట్టుకుని ఇంట్లోకి బరబరా ఈడ్చుకొచ్చారు దొరుకుత మనిషో పశువో కూడా ఎవరూ పట్టించుకోలేదు చేతులో ఏముంటే దానితోటే సత్తువకొద్దీ తలా వొకదెబ్బా తీశారు కొంతమంది పుల్లకట్టలతో డొక్కలో దూసుకుపొయ్యేలా కుమ్మి పోట్లు పొడిచారు మరికొంతమంది బడితెలు తీసుకుని కొత్తిన వంకన మోగేలా బాదమోదారు కర్ర నొసలిమీద పడుతోందో కంతలమీద పడుతోందో తలపుర్రెమీద పడుతోందో ఎవడికీ గమనింపులేదు సమయానికి చేతిలో ఏమీ లేకుండా రిక్తహస్తంగా వొచ్చిన కొంతమంది ఆ సామీలు తీరా మోసి దొంగని కొట్టనివాళ్ళకింద లెక్కకొచ్చి పోతామేమోనని బెంగటెల్లిపోయి పక్కనున్న వాడిచేతిలో కర్రలాగిపుచ్చుకుని ఆ మహాత్కార్యంలో తామూ వొక చెయ్యి వేశామనిపించుకుని తృప్తిపడ్డారు

దొంగ ఎట్లాగూ దొరికాడు కదా అని ఇంకా ఏమున్నదో ఏమి పోయిందో ఆరా చూసుకుంటున్నారు జ్వాలాపతి చంద్రహారమూ వంకీలజతా కనపట్టంలేదన్నది అన్నపూర్ణ అవిగాని చేజిక్కించుకున్నాడేమోనని దొంగ మొలలో నలుగురూ తడివి చూచారు కాని అప్పట్లేదు "అప్పుడే ఎవడికైనా అందించేశాడేమో—వీడు వొంటరిగా కన్నం వేశేందుకు రాడు" అన్నాడొక బుద్ధిమంతుడు

"అప్పుడే వూరు దాటిపోయివుంటాయి కూడాను" అని బళ్ళపరివాడొక మోటు బరి నగలు వెతకొలిసిన బాధ్యత నెత్తినించీ కిందికి దింపినందుకు అందరూ తేలికపడ్డారు ఆ రగులుకున్న 'వుద్రేకంలో అందరికీ మళ్ళీ రోషం తిరగబెట్టింది ఈ సారి మరొక తట్టవరస దెబ్బలు పడగానే దొంగ తాళలేక వంటింట్లోకి దూరాడు జారబడి గదమంచెదగ్గర మూల్గుతూ ముద్దలా కుప్పగూలి నెత్తురు కక్కుకున్నాడు

అన్నపూర్ణ నిదానంగా చూచింది దొంగంటే రాక్షసిలా పెద్దపెద్ద కోరలూ గ్రహభీతాకారంగా వుంటాడనుకుంది పదిహేను పదహారేళ్ళ పసివాడు! ప్రపంచంలో ఇంకా కళ్ళయినా తెరవని కుర్రకుంక! వీడా దొంగ? నిలువునా నీరయి పోయింది అన్నపూర్ణ

చచ్చిన పాముని చంపడానికి అంతా పోగయ్యారు మళ్ళీ అన్నపూర్ణ అటకాయించింది ఏమిటది? దున్నపోతుని బాదినట్టు బాదేస్తున్నారు! "కుర్రాడు చచ్చిపోతేనో" అని కేకలు పెట్టింది ఆ వూహ స్ఫురించినట్టయి అందరిలోనూ తళుక్కున మెరిసింది "చచ్చిపోతాడేమో" అన్నది గాని ఆ యిల్లాలు, నిజంగా చచ్చిపోయాడేమోనని బెరుకు పుట్టింది చాలామందికి దానితో ఎర్రటోపీలూ, లారీ కర్రలూ, పంచాయితీ రిపోర్టులూ, శవపరీక్షలూ, జైలుకటకటాలూ, అండమాను దీవులూ స్ఫురణకొచ్చాయందరికీ ఇహ క్రమంగా గుంపు పల్చబడింది

అంతలో నగలు దొరికినయ్యంటే దొరికినయ్యన్నారు । జ్వాలాపతి? తెముగుకొచ్చింది క్రితం రాత్రి "ఎందుకయినా మంచిది. రోజులు బావుళ్ళేదు ట్రంకులో

# భర్తృహరి సన్యసించినాడా?

ప్రాచీనకాలములో భర్తృహరి వ్రాసిన "సుభాషితము" సంస్కృతములో వ్రాయబడిన గొప్ప గ్రంధము. ఆ శ్లోకములు తెనుగులోనికి భాషాంతరీకరింపబడెను. ఏనుగుల లక్ష్మణకవి యీ సంస్కృత సుభాషితమును చక్కని తెనుగు పద్యములలో రచించెను. ఈ తెనుగుపద్యముల సుభాషితంకూడా చాలా సుప్రసిద్ధమైన తెనుగు గ్రంధంగా ఉన్నది. భర్తృహరిసుభాషితంలోని తెనుగు పద్యములు విద్యార్థులకు, విద్వాంసులకు బాగా పరిచితములైన పద్యములు.

ఈ భర్తృహరి ఏనాటివాడో, అతని జీవితకధా విశేషము లేవియో నిశ్చయంగా నిర్ధారణగా తెలియడం లేదు. ఇతడు తన సుభాషితములో మూడు శతకములను వ్రాసియున్నాడు.

(1) నీతిశతకము
(2) శృంగారశతకము
(3) వైరాగ్యశతకము.

"యీ - ట్సింగ్" అనే పేరుగల ఒక చైనా యాత్రికుడు సుమారు రెండు వేల ఏండ్లక్రిందట చైనానుండి భారతదేశమునకు వచ్చెను. ఈదేశములోని బౌద్ధమత పుణ్య క్షేత్రములను బౌద్ధవిద్యాపీఠములను పండితులను సందర్శించుటకు వచ్చెను. "యీ-ట్సింగ్" తన భారతదేశ పర్యటన విశేషములను వివరిస్తూ ఒక గ్రంధమును చైనా భాషలో ఆనాడు వ్రాసెను. ఈ ప్రాచీన చైనా యాత్రికుని గ్రంథములో యీ క్రింది విషయము వ్రాయబడెను.

"భర్తృహరి" యీప్రపంచ విషయ సౌఖ్యములందు చాలా అనురక్తుడై యుండెడివాడు. కామియై, ఐహిక సౌఖ్యాసక్తుడైయుండిన భర్తృహరి బౌద్ధ సన్యాసియగుటకు చాలా సార్లు యోచించెను. కాని, విషయ సౌఖ్యములను విడిచిపెట్టుటకు అతని మనస్సు ఒప్పుకోలేదు. ఇతనికి సన్యాసము యిప్పించవలెనని ఏడు సార్లు బౌద్ధగురువులు ప్రబల ప్రయత్నంచేసిరి.

చిట్టచివరకు సన్యసించి యుండవచ్చును.

# ★ దొంగా మనిషి ★

ఎంతభద్రంగాదాచినా పెట్టెపెట్టేఏకంగా ఎవడైనా కాజెయ్యగలడు. అంచాత అజాగ్రత్తగా పూజలగదిలో దేవతార్చనపెట్టిలో తాళం లేకండా పడేసివుంచితే అక్కడ నగలుంటాయని నరమానవు డెవడికీ పూహకంద"దని తను చెప్పిన వుపాయం జ్వాలాపతీ మర్చిపోయాడు. పెనిమిటి చెప్పిన మాదట నగలు తనచేత్తో తనస్థలం మార్చిన సంగతి అన్నపూర్ణకీ గుర్తులేదు ఆ ఖంగారులో. అయితే దొంగ ఏమి కాజేసినట్టు, ఏమి దాచేసినట్టు అన్నది సమస్య అయి కూచుంది అందరికీ. ఏదో చోరీ చేసి వుంటాడు. అదిమాత్రం రూఢి.

అన్నపూర్ణ అంతా వెతికింది. ఏమీ పోలేదు. పళ్ళెంలో చిత్రాన్నంమాత్రం తరిగింది. వెండిగిన్నెలో పరమాన్నం మచ్చుకైనా లేదు. తప్పేలాలో తోడు కొంటూ తోడుకుంటూవున్న గొడ్డిపెరుగు సగానికిసగం మాయమయింది. వెండి అరిటాకులో అన్నం కలుపుకుని తిన్న ఆనవాలు స్పష్టంగా అవుపిస్తోంది. అంతే. "కడుపునిండా అన్నం తిందామని వొచ్చినట్టున్నాడు అభాగ్యుడు. మధ్యస్థంలో మనం అల్లరిపెట్టాము" అన్నాడు జ్వాలాపతి. "సగం తిని అర్ధాకలితో లేచిపోతున్న దరిద్రనారాయణు అన్యాయంగాపట్టుకుని కొట్టేశారు మీరు..."అన్నది అన్నపూర్ణ.అంతా తెల్లబోయారు. వాడు ఇంతాజేసి, ఆకలికి తట్టుకోలేక నాలుగు మెతుకులు కొరికి పోదామని ఇంటో జొరబడ్డ అనాధ అని తేలింది. చివరకి జ్వాలాపతి మనస్సు కరిగింది, ప్రమాదం గుర్తించాడు. ఏదో ఒకపెద్ద గజదొంగని పట్టుకున్న ప్రతిష్ఠ నిష్కారణంగా నేలపాలైపోతున్నందుకు చాలామందికి ఆశాభంగం కలిగింది. అంత త్వరగా దొంగని మనిషిగా గుర్తించాలిసిన అవసరమొస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. ఏమి చేస్తారు? తప్పనిసరిగా అంతా గాయాలకి కట్లుగట్టే ప్రయత్నంలో పడ్డారు. కాని ఆకస్మికంగా పుట్టుకొచ్చిన దయారసాన్ని వెనక్కినెట్టి ఒక భయం అందరినీ ఆవరించింది. ఇది ఖూనీ కేసు కింద తయారయితే?

దానితో 'అరిపూస నాదగ్గర పుష్కలంగా వుంది తీసుకొస్తా'నని వొకడూ, 'మంగలి వీరన్న కట్లుగట్టడంలో మంచిచెయ్యి,వాడి హస్తవాసి మంచిది, చిటికలో లాక్కొస్తాను చూస్తూవుండం'డని మరొకడూ, 'నాదగ్గర మేలిరకం వాతరాక్షసముంది కాళ్ళూ చేతులూ చల్లబడితెయ్యేమో కనిపెడుతూ వుండం'డని ఇంకొకడూ - ఇట్లా ప్రతి ఆసామీ మరొహాణ్ని వుండమని పురమాయించి అందరూ చల్లచల్లగా తలోకదారినీ ఇళ్ళకి జారుకున్నారు. కడాపటికి ఖంగారు పడుతో జ్వాలాపతీ, కన్నీళ్ళతో అన్నపూర్ణా కవురంపి రప్పించిన క్యాంపు డాక్టరూ మిగిలారు. జ్వాలాపతి మణికట్టు పట్టుకు చూచాడు. నాడి దొరకడంలేదు. అన్నపూర్ణ ముకుపుటాల దగ్గర వేలుపెట్టి చూచింది. వూపిరి సోకుతున్నట్టులేదు. డాక్టరుమాత్రం చకచకా అయొడిన్ రాసి సూచరింగ్ నీడిల్‌తో కుట్టి గాజ్ పీస్ యాక్రిప్లావిన్ లోషన్‌లోముంచి పొడిదూది పైనవేసి బ్యాండేజి చేశాడు. తలకి కట్లుకట్టాడు. కాళ్ళకి, చేతులకి..వొళ్ళంతా గాయపడినవాడికి ఎక్కడెక్కడ కట్లుకట్టాలో ఏమి తేలుతుంది?

పసివాడు కొంచెం తెప్పిరిల్లి కదిలాడు. అన్నపూర్ణా జ్వాలాపతీ చేతులు జోడించి కనపడే డాక్టరుకీ కనపడని దేవుడికీ దణ్ణాలు పెడుతున్నారు, ఈ పాదిత్యం తమకి చుట్టుకోకుండా కాపాడమని.

పసివాడిలో రవంత కదలిక కనిపించింది. నీరసంగా "అమ్మ - అయ్యా—" అంటూ వేలు చూపిస్తున్నాడే దిక్కుకో. జ్వాలాపతికి మసకమసగ్గా గుర్తొచ్చింది. నిన్నరాత్రి ఖాళీలేదని తను తిప్పేసిన బడుగురైతుకుటుంబంతాలూకా ఈ పసివాడు? అతని కేమీ తోచలేదు. వాళ్ళు వూరిబైట మర్రిచెట్టుకింద మూటలు దింపుకుని వుసూరుమంటూ దిక్కులు చూస్తూ కూచోటం అతనెరుగును. అతన్ని చూశాడుకూడా. కాని, ఏమిటి చేసేది?

ఏదో ప్రమాదం కమ్ముకొచ్చేస్తోంది. పసివాడి మొహాన్ని నల్లని చాయ ముసురేసినట్టు ఆవరిస్తోంది. అన్నపూర్ణ చాతనయిన వుపచారాలు చేసింది. జ్వాలాపతి కూడా కన్నసంతానమయితే ఎంతగా తపనపడతాడో అంత ఆత్రమూ పడ్డా కాని డాక్టరు పొరపడ్డాడు యాక్సిడెంటన్

ఇన్‌జక్షన్ ఇవ్వడం మరిచిపోయాడీ ఆందోళనలో. సమయానికి జ్ఞప్తికొచ్చినా ప్రయోజనం లేకపోను. ఆ ఇంజక్షను క్యాంపు ఆసుపత్రిలో లేదు. బస్తీకి ఇరవైమైళ్లి దూరం కవురుపెడితేనే గాని దొరకడం దుర్లభం. డాక్టరు పెదవు విరిచాడు. పసివాడికి ధనుర్వాతం కమ్మే సూచనలు కనపడసాగాయి. కన్నతల్లీ తండ్రీ చప్పగా ఆరిపోని నిస్పృహా అంచులలో పట్టుకుని వేళ్ళాడుతున్నారో యేమో ఆ పసివాడు పాపం దీనంగా వేలు ఆదిక్కుగా చూపిస్తూనే వున్నాడు. అన్నపూర్ణకి అర్థమయింది. ప్రాణం హరీఅనే లోపుగా తల్లినీ తండ్రినీ ఒక్కసారి కళ్లారా చూచుకుందామని తపన పడుతున్న ఆ పసివాడి లేతగుండె కళ్ళకి కట్టిందామెకి.

వాళ్లుకూడా ఎన్నిరోజులనించీ తిండి లేక అటమటిస్తున్నారో ఆ చెట్టుకింద. జ్వాలాపతిగుండెలు వేగంతో కొట్టుకున్నాయి.

అన్నపూర్ణ గబగబా కిసింత అన్నమూ, పూరగాయీ మూటగట్టి "ఏమయినా సరే కుర్రవాణ్ణి తలిదండ్రుల చేతుల్లో పెట్టాలి—పెట్టితిరాలి — బండీ తీసుకురండి" అని తొందరపెట్టింది. డాక్టరుకూడా "నిజమే-అది మన ధర్మం" అన్నాడు ముక్తసరిగా. జ్వాలాపతి అదిరిపడ్డాడు. ఎట్లా? ఈ కాళరాత్రివేళ! మాట్లాడితే కరిచే ఈదర గాలిలో గడ్డకట్టిన చీకటి ఘడియల్లో— ఎక్కడ? ఎవరికప్పగించేది? ఆ నిర్భాగ్యుల్ని ఎట్లా చూచేది? ఏమని సమాధానమిచ్చేది? తనని క్షమిస్తారా వాళ్ళు? తను చేసిన అపచారం వాళ్ళకి మాత్రమేనా? అక్కడ ఆకల్తో అల్లాడే దిక్కులేని పక్షులందరిమీదా తుపాకీ పేల్చాడా? వాళ్ళందరి వుసురూ తనకి తగుల్తుందా? ఏమిటి పరిహారం దీనికి? జ్వాలాపతికి మెదట్లో రైళ్లు పరిగెడుతున్నాయి. "మీరు వచ్చినాసరే రాకపోయినాసరే నేనొకర్తెనీ కుర్రవాణ్ణి అప్పగించి వాళ్ళ పాదాల దగ్గిర పెట్టివస్తాను. చంపించిచాలక చచ్చేముందైనా మనం కనికారం చూపకపోతే భగవంతుడూరుకోడు. నిష్కారణంగా వొక పసివాడి నిండుప్రాణాలు నిలువునా తీసింది చాలక, వాణ్ణి చివరి ఘడియలలో అమ్మకీ అయ్యకీ దూరంచేసి అదనంగా పాపం కట్టుకోవాలని వున్నదా మీకు? లేవండి ఆలోచించకండి" అన్నది ఆత్రంగా.

ఒక్క క్షణం ఆలస్యంచేస్తే, ఆ రాత్రి—ఆ ఘడియ ఆజన్మాంతమూ కొరివిదెయ్యాలల్లే వేటాడితీరతాయి గావును - దొంగదొరికాడన్న సంబరమే కాని అంతా కలబడి కళ్లయెదట వొక మనిషిని చంపేస్తుంటే చూస్తూ వూరుకున్నామా-దొంగా మనిషేనన్న జ్ఞానమే నశించిపోయింది మనలో అని చలించిపోయారిద్దరూ.

కట్టెకట్లు కడుతూనే వున్నారు. కారే నెత్తురు కారుతూనే వుంది. బండి వచ్చింది. పదిలంగా కుర్రవాడిని బండిలో పడుకోబెట్టి బయలుదేరారు. డాక్టరు బండి వెనకాలే నడుస్తున్నాడు. తోవలో ఎవ్వరూ మాట్లాడుకోలేదు.

దూరాన్న మర్రిచెట్టుకిందనించీ హాహా రావాలు వినిపిస్తున్నాయి. 'మసకచీకట్లో అన్నం పట్టుకొస్తానని ఆ వురుమంటూ బయలుదేరిన కుర్రకుంక ఇంకా రాలేదేమో' అని గగ్గోలుపడుతున్న అభాగ్యుల ఆక్రందన స్పష్టంగా వినపడుతోంది.

బండి ఆగింది. వొణుకుతున్న చేతులలో పెట్టారు గాయపడి కొనవూపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆ చిన్న దేహాన్ని. డాక్టరు బ్యాటరీలైటు వేసి జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పాడు. ముసలిరైతుదంపతులిద్దరూ గొల్లుమన్నారు. ఆ బక్క చిక్కిన పాలికాపు కళ్ళల్లో దారిద్ర్యంచాత ఇంకిపోగా ఇంకిపోగా మిగిలిన ఏ నిప్పునెరుసో కణకణలాడి భగ్గుమంది. అన్నపూర్ణ గజగజ వొణికిపోయింది. జ్వాలాపతి నీరసంగా నిలుచుండిపోయాడు.

పాలికాపు శోకావేశంలో తన చేతిలో వుంచిన మూట విప్పి అన్నమంతా వాళ్ళ మొహాన్ని ఝల్లునకొట్టి కెవ్వన కేక పెట్టాడు పిచ్చివాలకంగా. డాక్టరు బ్యాటరీలైటుమీట వెనక్కి నెట్టాడు. జిమ్మకుంటూ చీకటి కమ్మేసింది. బండి తిరుగుమొహం పట్టింది.

అటూ యిటూ మూగిన ఎత్తయిన నీలికొండలు ఆవులిస్తున్నాయి. సూదిమొనల లాంటి చుక్కల కిరణాలు గుండెలలో, గుండె లోతులలో అట్టడుగున తెట్టుగట్టిన పాపభయాన్నే కెలుకుతున్నాయి కెక్కిరిస్తున్నాయి. ఇలకోడికూతలలోనుంచీ, తీతువుపిట్టల అరుపులలోనుంచీ, ప్రతిధ్వనిస్తూ వచ్చే శాపాలలాంటి వాక్కులు శూలపుపోటులై చెవులలోనించీ అంతరాంతరాలలోకి దూసుకుపోతున్నాయి.

ఇంట్లో పడగానే జలదరించే కాళ్ళతో అమ్మణ్ణిని గట్టిగా కావలించుకుంది అన్నపూర్ణ. ★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ 1-0-0

రాబోవు ఆటలపోటీకి



అమృతి
రక్తశుద్ధి
ద్రావకము.




ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రమకరమైన ఆటలను ఉద్రేకపూరితమైన క్షణాలను నిబ్బరంగా అలసట పొందకుండా నెగ్గటానికి అతడికి సహాయపడుతుంది.

355.A.E.

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్.

ఒరిస్సా, నైజామ్స్, ఆంధ్రజిల్లాలు, తమిళనాడు, మైసూరు, బొంబాయిలకు, ఏజెంటు:
మెసర్స్: శీతారామా జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
బరహంపూర్-సికిందరాబాదు-విజయవాడ-మధుర - బెంగుళూరుసిటీ - బొంబాయి.

కావలెను
ఫిలిము కంపెనీకి

కొత్త తారలకు, ఇతర ఆర్టిస్టులకు గ్యారంటీగా అవకాశం లభించును. ఫిలిము, మరియు రికార్డు టెస్టులకు మీరు రు 20/-లు పంపగలిగిన వెంటనే మాకు వ్రాయండి. లేకున్న వ్రాయవద్దు.

Maharaja Film Company,
12 th Road Khar. Bombay-21.